**Sakshi dated 28-07-2014**

# యువత రాజకీయాల్లోకి రావాలి

## - మంత్రి ఈటెల




**విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న మంత్రి ఈటెల రాజేందర్**



**విద్యార్థినుల సందడి**

శ్రీనగర్‌కాలనీ:

దేశాభివృద్ధికి యువత నడుం బిగించాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఎంవీఎస్ ఆర్ ఇంజినీరింగ్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలను అందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... యువత ఉద్యోగాల్లోనే కాకుండా రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలన్నారు. మెట్రోరైల్ ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ... నేటి ఆధునిక జీవనంలో శాస్త్రీయ విధానాల ద్వారానే ఏ పనైనా జరుగుతుందని తెలిపారు. అనుకున్న దానికంటే 20 నెలల ముందే మెట్రో రైల్ ప్రాజెక్ట్ పూర్తి చేసి, రికార్డును సృష్టిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో మెట్రో ఇండియా చైర్మన్ సి.ఎల్.రాజం, ప్రిన్సిపాల్ శాస్త్రి, పాఠశాల సిబ్బంది జితేందర్‌నాథ్, పురుషోత్తం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**Eenadu dated 28-07-2014**






# పట్టా చేతికందింది.. ఉత్సాహం ఉరకలెత్తింది..

**శ్రీనగర్‌కాలనీ:** నాదర్‌గూల్‌లోని మాటూరి వెంకట సుబ్బారావు (ఎంవీఎస్ఆర్) ఇంజినీరింగ్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శ్రీనగర్‌కాలనీలోని శ్రీసత్యసాయి నిగమాగమంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... మానవ వనరులు పెంచుకున్న దేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. పట్టుదలతో కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, మెట్రో ఇండియా ఆంగ్ల దినపత్రిక ఛైర్మన్ సి.లక్ష్మిరాజం, మాతృశ్రీ సంస్థల ప్రతినిధులు జితేంద్రనాథ్. ఎం.వి.ఎస్.పురుషోత్తం, రాంబాబు, కళాశాల ప్రిన్సిపల్ పి.ఎ.శాస్త్రి పాల్గొన్నారు.





**Namasthe Telangana Dated 28-07-2014**




# విజ్ఞానాన్ని సమాజం కోసం ఉపయోగించాలి

## ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్

బంజారాహిల్స్, జూలై 27 (టీ మీడియా) : విద్యార్థులు తమ విజ్ఞానాన్ని సమాజ హితం కోసం ఉపయోగించాలని ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... గతంలో ఇంజినీరింగ్, మెడికల్ కాలేజ్‌లో సీటు వచ్చిందంటే తమ పిల్లలకు బంగారు భవిష్యత్ ఉంటుందని తల్లిదండ్రులు భావించేవారని ఇప్పుడు ఇంజినీరింగ్ పూర్తి చేసినా ఉద్యోగం గ్యారంటీ లేకుండా పోయిందన్నారు. చదువంటే కేవలం ఉద్యోగాన్ని సంపాదించేందుకే కాదని విజ్ఞానాన్ని పెంపాదించడానికి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెట్రో ఇండియా పత్రిక చైర్మన్ సీఎల్ రాజం, హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఎస్ఏ. శాస్త్రి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ పూర్తి చేసిన 500 మంది విద్యార్థులకు పట్టాలు అందజేశారు.

